


సవ్యసాచి
ఆయన
శిరసు
ఆకాశంలో...
కాళ్లు నేలతల్లి ఒడిలో
కోట్లాది నక్షత్రాల నడుమ
వెలుగులు చిమ్మే
చంద్రుడు
S tv
SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# పారిశ్రామిక ప్రపంచంలో

# సరికొత్త విప్లవానికి ఆద్యుడు





**ప్రపంచాన్ని ఏలుతోన్న పోతవరం గ్రామ పుత్రుడు ఎన్.వి.రావు**

చిన్నపాటి విజయం సాధిస్తే చాలు మనలో చాలా మంది కాళ్లు గాల్లో తేలుతూ ఉంటాయి. నేలమీద నడవడమే నామోషీగా భావిస్తాం. అటువంటిది ఆకాశమంత ఎత్తు ఎదిగినా..భూమాత అంత విశాలంగా సామ్రాజ్యం విస్తరించుకున్నా మట్టివాసన మర్చిపోని వారు ఉంటారంటే నమ్ముతారా? పుట్టిన ఊరినీ.. ఆ ఊరితోనూ అక్కడి ప్రజలతోనూ చెట్టూ చేమలతోనూ ఆధ్యాత్మిక శోభలతోనూ ఉన్న అనుబంధాన్ని గుండెల్లో పదిలంగా దాచుకుని మురిసిపోయే గొప్ప మనుషులు ఉంటారంటే నమ్ముతారా? సొంత ఊరిని వదిలి దూరాన ఉన్న మహానగరంలో స్థిరపడిపోయి పారిశ్రామిక వేత్తగా కోట్లకు పడగలెత్తి...ఇంద్రభవనాల సముదాయాలు కలిగి ఉండి..

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది





## ప్రపంచ దేశాల్లో తన పేరు మార్మోగిపోతూ ఉన్నా..

ఆయన మాత్రం తన ఊరి పేరునూ జ్ఞాపకాలను అనుక్షణం స్మరించుకునే వారు కూడా మనతోనే ఉన్నారంటే నమ్ముతారా? ఇందులో ఏదీ కూ డా మీరు నమ్మలేకపోవచ్చు కానీ...ఈ మూడు ప్రశ్నలకూ ఒకే ఒక సమాధానం హైదరాబాద్ లోనే ఉందంటే అందరూ నమ్మి తీరాల్సిందే. తప్పదు ఆ ఒక్క సమాధానమే నందెపు వెంకటేశ్వరరావు. ఎన్వీరావుగా ప్రపంచంలో పాపులర్ అయిన పారిశ్రామిక వేత్త ఎన్ .వి. రావు. ఆయన చిన్ననాటి బంధువులకు స్నేహితులకు మాత్రం ఆయన బాలాజీ. ఎంత ఎదిగినా చెట్టు గర్వ పడదు. అటువంటి ఓ మహావృక్షం మనిషి రూపం ధరిస్తే ఆయనే ఎన్వీరావు అవుతారు.



Bharath Talents
Book Of World Records
CERTIFICATE
HIGHEST COW DUNG CAKES
Sri Dr. Nandepu Venkateswara Rao
Chairman and Managing Director Of Metrochem API Pvt Ltd.
Hyderabad, India was organised
Bhogi Festival with 15 lakhs cow dung cakes
on 13-01-2021 in Amalapuram, East Godavari District,
Andhra Pradesh, India.
(Ch.Mohith Krishna)
Chief Editor, Bharath Talents World Records



## 700 రూపాయల జీతగాడు

# వేల కోట్ల పరిశ్రమకు అధిపతి అయ్యాడు

విజాయానికి ఏడు మెట్లు.. తక్కువ సమయంలో విజయం సాధించడానికి షార్ట్ కట్స్ ఉండవు. అలా ఉంటాయని ఎవరైనా చెబితే అవి మనల్ని మోసం చేయడానికే తప్ప ఇంకెందుకూ కాదంటారు  ఎన్.విరావు. ఎవరీ ఎన్.వి.రావు అనే కదా మీ ప్రశ్న. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆకుపచ్చబంగారంలా మెరిసిపోయే కోనసీమలో కొబ్బరి చెట్ల సైనికుల పహారా నడుమ అరటి తోటలు వరి పైరులతో కళ కళ లాడిపోయే పచ్చటి పంటపొలాల నడుమ ఉన్న ఓ చిన్న గ్రామం పోతవరం. ఆ గ్రామానికి మునసబు  నందెపు భాస్కర రామ్మూర్తి. భాస్కర రామ్మూర్తి-రత్నమణి దంపతులకు 8 మంది సంతానం. అయిదుగురు అబ్బాయిల్లో చివరి వాడే ఎన్.వి.రావు . ఊరిలో తండ్రి జమీందారు.

## చుట్టు పక్కల గ్రామాల్లో వీరి కుటుంబానికి చాలా పెద్ద పేరుంది

మోతు బరులు.ఈ కుటుంబంలో పుట్టిన ఎన్వీరావుకు వాళ్ల నాన్నగారు పాకెట్ మనీ కింది మూడు వేల రూపాయలు ఇచ్చేవారు. అంతటి సంపన్న కుటుంబంలో పుట్టినా.. తన కాళ్ల మీద తాను నిలబడి..తనతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ..సమాజానికీ..ప్రపంచానికి అవసరమైన అన్వేషణలు చేస్తూ ఎదగాలని బాల్యం నుంచే బలమైన భావాలున్న ఎన్వీరావు 1988 లో అమాంతం కోనసీమ ను మొదటి సారి వదిలి హైదరాబాద్ పయనమయ్యారు. దుండిగల్ ప్రాంతంలో ఓ కంపెనీలో పనికి చేరారు.







S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

నెలకు ఏడువందల రూపాయల జీతం. తన తండ్రి పాకెట్ మనీకింద ఇచ్చే మూడు వేల రూపాయలకన్నా తన కష్టార్జితమైన ఏడువందల రూపాయలే లక్షల రూపాయల పెట్టు అనుకున్నారు ఎన్వీరావు. ఒక రేకుల షెడ్ లో అష్ట కష్టాలు పడుతూ ట్రెయినీ



# 14 మందితో సంస్థను ఆరంభించి నాలుగువేల మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు



కెమిస్ట్ గా ఉద్యోగం మొదలు పెట్టారు. కేవలం ఉద్యోగంలా చేయలేదు. తాను చేసే పనితోనే కెమిస్ట్రీలో అంతులేని పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పోయారు.



# కిరోసిన్ స్టవ్ పెట్టుకుని వంట చేసుకునేవారు

టైమ్ లేకపోతే పక్కనే ఉన్న జామ చెట్టు నుండి రెండు కాయలు తెంపుకుని వాటితో ఆకలి చంపుకుని ఫార్మారంగంలో లోతుగా అధ్యయనం చేయడానికి నిత్య కృషీవలుడిలా బయలు దేరేవాడు. భవిష్యత్ లో ఫార్మా రంగంలో పరిశోధనలకు తానే ఓ కేంద్ర బిందువు కావాలనుకున్న ఎన్.వి.రావు రోజుకు 14 నుండి 16 గంటల పాటు అధ్యయనం చేసేవారు. అలా ఒకపక్క జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ..మరో పక్క ఫార్మా కంపెనీల పనితీరు గురించి అవగాహన పెంచుకుంటూ..ఉద్యోగుల స్థితిగతులు వారి ఇబ్బందులను అనుభవ పూర్వకంగా తెలుసుకుంటూ ఎదిగారు. ఉద్యోగం చేస్తూనే చదువుకుని డాక్టరేట్ అయ్యారు.




# మెట్రోకెమ్ ఏపీఐతో ఫార్మారంగంలో పాతుకుపోయారు

15 ఏళ్ల కు పైగా తాను రెక్కలు ముక్కలు చేసుకుని..చేసిన తపన యజ్ఞాల ఫలాన్ని 2004 లో మెట్రో కెమ్ ఏపీఐ పేరిట ఆవిష్కరించారు. హైదరాబాద్ ను ఫార్మారంగంలో అగ్రగామిని చేసిన ఎన్నో ఫార్మా కంపెనీల్లో మెట్రో కెమ్ కూడా ఒకటి. 40 కి పైగా దేశాలకు బల్క్ డ్రగ్స్ ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు. ఈ క్రమంలో 20కి పైగా ఉత్పత్తులకు పేటెంట్ హక్కులు కూడా పొందారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు దీటుగా నాణ్యమైన ఉత్పత్తులనే అందిస్తూ వచ్చారు. ఈ విషయంలో రాజీ పడేవారే కారు.



# మెట్రో కెమ్‌ను స్థాపించినపుడు కేవలం 14 మందితో మొదలు పెట్టారు





అక్కడి నుండి ఏటా 20 నుండి 30 శాతం వృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాల్లో ఖ్యాతి గడిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ వచ్చారు. హైదరాబాద్ లో ఆరు శాఖలు, విశాఖలో రెండుశాఖలతో మెట్రో కెమ్ కంపెనీ మర్రి చెట్టులా ఫార్మా పుడమిపై వేళ్లూనుకుంటూ విస్తరిస్తూ పోతోంది. ఇంత అద్భుత విజయం సాధించినా ఎన్.విరావులో ఎలాంటి గర్వం రాలేదు. పై పెచ్చు బాధ్యతపెరిగిందని మరింత వినయంగా నడుచుకునేవారు. ఫార్మా పరిశ్రమను ఆయన డబ్బులు సంపాదించే వ్యాపారంగా భావించలేదు. ఫార్మా కంపెనీతో ప్రపం చానికి ఎన్నో జీవాధార ఔషధాల తయారీకి అవసరమైన మూలకాలను అందిస్తారు.

తద్వారా కోట్లాది మంది మానవాళికి ప్రాణం పోస్తున్నారు. అంతు చిక్కని వ్యాధులకు పరిష్కారాలు కనుగొంటున్నారు. ఒక విధంగా మనిషి ఆయువును మరింతగా పెంచుతున్నారు. ఇది నిజంగా ఒక సేవ. అన్ని రకాల సామాజిక సేవలకన్నా మిన్న అయినది ఫార్మా రంగం. అందుకే ఎన్వీరావు ఈ రంగాన్ని ఎంచుకున్నారు. దీనికోసం తనజీవితాన్ని అంకితం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా తన డ్రగ్స్ మానవాళికి ప్రయోజనకరంగా ఉన్నందుకు మాత్రమే ఆయన ఆనందంతో గర్విస్తూ ఉంటారు.ఫార్మా రంగం అనేది నిరంతర జ్ఞాన వాహిని లాంటిది. కాల మాన పరిస్థితులకు అనుగుణంగా ఎన్నో మార్పులకు గురవుతూ ఉంటుంది. వాటికి అనుగుణంగా పరిశోధనలు చేస్తూ ఉండాలి.



# అంతర్జాతీయ ప్రమాణాలతో ఫార్మా సామ్రాజ్యాన్ని విస్తరించారు





దీనికోసమే రీసెర్చ్ వింగ్ ను ఏర్పాటు చేశారు. దానిపై కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ భవిష్య పరిశోధకులకు పని పెడుతూ కొత్త ఉత్పత్తులకు రూపకల్పన చేస్తున్నారు. ఎన్నో ఆవిష్కరణలు..వాటిని మించిన సామాజిక సేవలు..సంస్థ ఉద్యోగులకు నాణ్యమైన వసతులు మానవీయకోణంలో సదుపాయాలు సాయాలు అందిస్తున్నారు. వీటి కారణంగానే ఆయనకు అంతర్జాతీయ స్థాయిలోనే మంచి పేరు ఉంది. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఎఫ్.పి.సి.సి.ఐ. అవార్డును సొంతం చేసుకుంది మెట్రో కెమ్ కంపెనీ.

# ఆదర్శ భావాలు ఉన్నవాడే

# ఉద్యోగులను బంధువులనుకుంటాడు






తన కంపెనీలో పనిచేసేనాలుగు వేల మందిని ఆయన తనకుటుంబం అనుకుంటారు. తనకుటుంబ సభ్యులందరినీ ఒకలాగే చూడాలనుకుంటారు. అందుకేఅందరికీ క్వార్టర్లు..విధి నిర్వహణలో రుచికరమైన శుచికరమైన ఆరోగ్యకరమైన ఆ హారాన్ని కూడా అందిస్తున్నారు. వివిధషిఫ్టుల్లో పనిచేసేవారి అవసరాలను బట్టి సదుపాయాలు పెంచుకుంటూ వచ్చారు.దురదృష్ట వశాత్తూ తన సిబ్బందిలో ఎవరైనా మరణిస్తే వారి కుటుబం వీధిన పడిపోకుండా భారీ మొత్తంలో నగదు పరిహారం అందిస్తున్నారు. అంతే కాదు తన కంపెనీలో అందరికీ అన్నం పెట్టేపథకంలో తన సొంత పొలాల్లో పండించిన ఆర్గానిక్ కూరగాయలనే ఆయన వినియోగిస్తున్నారు. ఎరువులు, పురుగు మందులు, రసాయినాలు తాకని కూరగాయాలనే ఆయన వినియోగిస్తున్నారు. ఇక ఉద్యోగుల పనితీరును బట్టి తనకు వచ్చిన లాభాల్లో వారికి ప్రోత్సాహకాలు బహుమానాలు అందిస్తూనే ఉన్నారు. అందుకే ఆయన కంపెనీలో పనిచేసే ప్రతీ ఒక్కరూ ఇది నా సొంత కంపెనీ అనుకుని పని చేస్తారు. మెట్రో కెమ్ అనేది ఓ వసుధైక కుటుంబమే ఆ కుటుంబానికి పెద్దగా ఎన్వీరావు ఎప్పుడూ చిరునవ్వు చెదరకుండా అందరినీ ఆప్యాయంగా చూసుకుంటూ ఉంటారు.



# ఒక్కో మెట్టు ఎక్కే క్రమంలో మానవాళి పై ప్రేమను పెంచుకున్నాడు

ఎన్వీరావు మాత్రం అలా కాదు. కాలేజీ నుండి ఇంటికి వచ్చాక కాఫీయో టీయో ఇస్తే దాన్ని తాగుతూనే అందులో ఉండే మూలకాలేంటో రసాయినాలేంటో చెప్పేవారట. టీ చేసి ఇచ్చేవారికి సైన్స్ గురించి తెలీక ఏదో చెబుతున్నాడనుకునేవారు. ఆయన చెల్లెలు శేషు కుమారి మాత్రం సైన్స్ స్టూడెంట్ కావడంతో తన అన్న జిజ్ఞాస ను చూసి ఆశ్చర్యపోయేవారు.ఎనిమిది మంది సంతానంలో ఎన్వీరావు అయిదుగురు కొడుకుల్లో చివరి వాడు కాగా అందరికన్నా చిన్నదైన శేషు కుమారి ఎన్వీరావుతో ఎక్కువ చనువుగా ఉండేవారు. ఇద్దరి మధ్య



ఏజ్ గ్యాప్ ఎక్కువ లేకపోవడంతో ఆటలైనా పాటలైనా చిన్న చిన్న తగాదాలైనా ఇద్దరూ కలిసే ఉండేవారు.



# మహిళలంటే ఎన్.వి.రావుకు చాలా గౌరవం

వారికి సరియైన ప్రోత్సాహం అందిస్తే ఏ రంగంలో అయినా సరే పురుషులకన్నా గొప్పగా పనిచేసే సత్తా మహిళలకు మాత్రమే ఉంటుందని ఆయన అంటారు. అందుకే పురుషుల పరిశ్రమగా ముద్రపడ్డ ఫార్మా కంపెనీలో పురుషులు మాత్రమే చేసే పనులుగా ముద్ర పడ్డ చాలా పనుల్లో మహిళలకు



అవకాశాలిచ్చారు ఎన్వీరావు. ఊరికే అవకాశాలిచ్చి వదిలేయలేదు. అందులో వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఆ తర్వాత వారికి అడుగడుగునా అండగా ఉంటూ వారి ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారు. అందుకే ఎందరో మహిళలు మెట్రో కెమ్ లో అన్ని విభాగాల్లోనూ సత్తా చాటుతున్నారు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది






# పరిశ్రమ...ఆధ్యాత్మిక చింతన... ప్రకృతి ఆరాధన



ఒక మనిషి ఒక రంగంలో రాణించడమే చాలా కష్టం. ఆ రంగంపై పట్టు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అంటే ఇంచుమించు అసాధ్యం. అటువంటిది ఎన్.వి.రావు ఒక్క ఫార్మా పరిశ్రమతో ఆగలేదు.జీవితంలో సగానికి పైగా దానికే అంకితం చేసి ఫార్మా రంగాన్ని తన బిడ్డగా పెంచి పెద్ద చేశారు. దాంతో పాటే ఆయన తన జీవితంలో మరో రెండు కీలక రంగాలనూ ప్రేమగా తాకుతూనే వచ్చారు. ఎన్.వి.రావు సొంత గ్రామం అయిన పోతవరం జాతీయ రహదారి 216ని ఆనుకునే ఉంటుంది. ఊరికి మొదల్లోనే వినాయకుని గుడి ఉంటుంది. ఇక పోతవరం అనగానే జిల్లా మొత్తం మీద ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వచ్చేది పాటెమ్మ జాతర.కోట్లకు పడగలెత్తినా ఎన్వీరావు పోతవరం గ్రామాన్ని మర్చిపోలేదు. ఏటా సంక్రాంతి సమయంలో ఇక్కడకు రావలసిందే.



# త్రిశూలంలా మూడు వ్యాపకాలకూ సమాన ప్రాధాన్యత

నాలుగు రోజుల పాటు తమ బంధుమిత్ర సపరివారమంతా అక్కడ కావలసిందే. విందులు వినోదాలు ఆటలు పాటలు ఆప్యాయపు పలకరింతలు ఒకరినొకరు ఏడిపించుకోవడాలు..ఉడుక్కున్న వారిని అంతలోనే ఆటపట్టించడాలు హౌసీ ఆటలు సీక్రెట్ గా చెవులు కొరుక్కునే వింత వింత విన్యాసాలతో నాలుగు రోజుల పాటు నందెపు వారి బంధుగణమంతా పోతవరంలో సందడి చేయాల్సిందే. ఈ సంస్కృతిని తన తర్వాత ముందుకు తీసుకెళ్లేలా తన పెద్దబ్బాయి హర్ష వర్ధన్...రెండో అబ్బాయి హరదేవ్ లతో పాటు



పెద్ద కోడలు యజ్ఞ చిన్న కోడలు స్నేహితలను ఈ సంబరాల్లో భాగస్వాములను చేస్తున్నారు ఎన్.వి.రావు.



# పోతవరం గ్రామంలో 500 గడపలు ఉంటే ప్రతీ ఇంటిలో కనీసం ఒకరు మెట్రో కెమ్‌లో ఉద్యోగులే



తన ఊరి ప్రజలపై అంత మమకారం ఎన్వీరావుకు. మెట్రో కెమ్ స్థాపనకు ముందే ఆయన ఏ కంపెనీలో పనిచేసినా అందులో తన గ్రామానికి చెందిన వారికే కాకుండా గోదావరి జిల్లాల్లో ఉండే నిరుద్యోగ యువతకు అవకాశాలు ఇప్పించారు ఎన్వీరావు. మెట్రో కెమ్ పెట్టిన తర్వాత ఆయన వివిధ కంపెనీల్లో చేర్పించిన వారంతా ఆయన కంపెనీకి వలస వచ్చారు. అందరినీ తన మనుషుల్లా ఆయన చూసుకుంటున్నారు.





# ఇక ఆధ్యాత్మిక రంగం గురించి చెప్పుకోవాలి



పోత వరంలో పాటెమ్మ దేవాలయం, చెన్నకేశవ స్వామి ఆలయం, రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయం వంటి మొత్తం ఎనిమిదికి పైగా దేవాలయాలున్నాయి. వాటన్నింటికీ ఏటా అభివృద్ధికోసం నిధులు అందిస్తున్నారు ఎన్వీరావు. దేవాలయాల్లో కొత్త వసతులు ఆధునికీకరణకు అయ్యే ఖర్చును తానే భరిస్తున్నారు . అంతే కాదు పాటెమ్మ జాతర మొత్తం ఎన్వీరావే తన భుజాలకెత్తుకుంటారు. పాతికేళ్లుగా ఈ జాతర ఆయన చేతుల మీదుగానే సాగుతోంది. పరిశ్రమ అనేది ఒక వ్యాపకం. ఆధ్యాత్మిక సేవ అనేది మరో ఆరాధన. మూడోది ప్రకృతి ప్రేమ. ఎన్.వి.రావుకు మట్టి అంటే ప్రేమ. చెట్టు అంటే ఆరాధన.


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# ఆకుపచ్చదనం అంటే ప్రాణం



అందుకే పారిశ్రామిక వేత్తగా క్షణం తీరికలేని బిజీ లైఫ్ గడుపుతూనే ఆయన కోనసీమలో వ్యవసాయం కూడా చేస్తున్నారు. వ్యవసాయం అంటేఎకరానికి ఇంత ఉత్పత్తి సాధించాలన్న టార్గెట్ కాదు. భూమాత కడుపులో చిచ్చు రేపే విష రసాయినాలు పురుగు మందులుఎరువులు వెదజల్లడం కాదు. ప్రకృతికి మనస్ఫూర్తిగా ఆరాధన చేయడమే వ్యవసాయం అంటారు ఎన్వీరావు. అందుకే తన పొలంలో రక రకాల పంటలు సాగు చేస్తారు.







అన్నీకూడా సేంద్రియ సాగే. ఒక్క చెంచా ఎరువు కూడ వేయరు. రసాయినాల జోలికి వెళ్లరు. పురుగు మందుల జాడ ఉండదు. అందుకే ఆయన పొలంలో సాగయ్యే కూరగాయలు అమృతంలా ఉంటాయి అవి ఎవరికీ అమ్మరు. తమ బంధు మిత్రులకు ఉచితంగా పంచిపెట్టి మిగతా ఉత్పత్తులను తన కంపెనీలో ఉచిత భోజన పథకానికి విని యోగిస్తారు.కార్పొరేట్ కంపెనీ ల సామాజిక బాధ్యతలో భాగంగా మెట్రో కెమ్ తరపున సి.ఎస్.ఆర్. నిధుల నుండి తెలంగాణా, గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు జిల్లాల్లో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుననారు. విద్యాసంస్థలకు అవసరమైన సామగ్రి వసతుల కల్పనకు ఖర్చు చేస్తున్నారు. అలాగే పర్యావరణ హితం కోసం మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ ట్రీ గార్డులు అందిస్తున్నారు ఎన్.వి.రావు.



# నందెపు సామ్రాజ్యపు రాజభవన సముదాయం



పోతవరం గ్రామంలో ఎన్.వి.రావు ముత్తాతల కాలం నాటి ఇల్లు ఇప్పటికీ రాజభోగంతో వెలిగిపోతూ ఉంటుంది1937 లో నిర్మించిన విశాలమైన పెంకుటిల్లు నాటి వైభవానికి చిహ్నంగా ఉంటుంది. ఎన్.వి.రావు సోదరులంతా ఇక్కడే ఉండడంతో ఈ ఇంటిని ఆనుకుని ఉన్న ఇతరుల ఇళ్లను కూడా కొనుగోలు చేసి నందెపు వారి సామ్రాజ్యాన్ని విస్తరించారు. పాత ఇంటి ని పాత జ్ఞాపకాలను ప్రేమగా గుండెల్లో దాచుకోవాలన్న తలంపుతో తాతల నాటి ఇళ్లను అంగుళం కూడా చెక్కు చెదరనీయకుండా కాపాడుకుంటూ వస్తున్నారు.



## ఆ ఇంట్లోకి ఒక్కసారి వెళ్తే చాలు

# తమ చిన్ననాటి జ్ఞాపకాలు..

మధురమైన స్మృతులు.. తాత ముత్తాతల కాలం నుండి కొనసాగుతూ వచ్చిన మర్యాదలు.. ఆప్యాయతలు..అనురాగాలు..అనుబంధాలు అన్నీ గుర్తుకు వస్తాయంటారు ఎస్.వి.రావు. ఈ అనుభవాలను గుర్తుకు వస్తే చాలు తమకు తెలీకుండానే పిల్లలం అయిపోతామంటారు. వీరి ఇళ్లకు దగ్గర్లోనే పెద్ద చెరువు ఉంది. అందులో ఒకప్పుడు





ఎర్ర కలువలు, తెల్ల కలువలతో కళ కళ లాడిపోయేదని ఎస్వీరావు తో పాటు ఆయన సోదరి శేషు కుమారి గుర్తు చేసుకుంటూ ఆనందంతో కళ్లు చెమరుస్తారు.

# ఊరిలో పాటెమ్మ జాతర పెద్ద పండుగ



ఎదిగినా..తన కాళ్లు మొదటి అడుగు ముందుకు వేసింది పోతవరంలోనే అని ఆయన మర్చిపోలేదు. ఎంత సంపాదించామన్నది కాదు ముఖ్యం ఆ సంపాదనను ఎంతమంది ఆనందానికి.. ఎంతమంది జీవితాలు నిలబెట్టడానికి వినియోగించామన్నదే ముఖ్యమంటారు ఎన్వీరావు.





పాటెమ్మకు ఏటా ఎన్వీరావు స్వయంగా అమ్మవారికి బట్టలు పెట్టి పుట్టి నింటి నుండి మెట్టినింటికి ఆడపడుచును పంపినట్లు పాటెమ్మ అమ్మవారిని ముత్యాలమ్మ వారిని సంప్రదాయ ఆచారాలు పూజలు క్రతువులతో భక్తిగా సాగనంపుతారు. తన తండ్రి చేపట్టిన కార్యక్రమాలను తాము కొనసాగించడం ఆనందంగా ఉందంటారు ఎన్వీరావు.ఇక ఏటా నందెపు వారి గేదరింగ్ పండగను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు ఎన్వీరావు. ఆ సమయంలో కోట్లాది రూపాయల టర్నోవర్ ఉండే కంపెనీ అధిపతి అయిన ఎన్.వి.రావు తన బంధువులతో చెల్లెళ్లతోనూ కలిసి పొట్టక్కి బుట్టల కలోసం పనస ఆకులతో బుట్టలు అల్లుతారు. ప్రపంచం గర్వపడే స్థాయికి

వైశాఖ మాసంలో చివరి అమావాస్యకు ముందు వచ్చే ఆదివారం పాటెమ్మ జాతర జరుగుతుంది. ఆ మర్నాడు పెద్ద ఎత్తున తీర్థం జరుగుతుంది.ఈ సంబరాలన్నీ ఎన్.వి.రావు సమక్షంలోనే జరుగుతాయి.



# ప్రాచీన సంస్కృతికి పట్టం కట్టే పర్యావరణ వైభవం




వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచినా ఆర్థిక స్థోమత లేక మధ్యలోన ఆగిపోయేవారు ఉండకూడదని వారికి ఆర్థిక సాయాలు కూడా చేస్తూ ఉంటారు. బీచ్ వాలీబాల్ కు థాయ్ లాండ్‌లో ఆడేందుకు అర్హత సాధించిన పోతవరం అమ్మాయి సుంకర లావణ్యను పిలిచి వెన్ను తట్టి ప్రోత్సహించి లక్ష రూపాయల చెక్ అందజేశారు స్వీరావు. వీటికి లెక్క ఉండదు.



పరిమితులూఉండవు. నిరంతర ప్రక్రియలా సాగిపోతూనే ఉంటాయి.





## ఆయన చేసిన సేవలు, సాయాలను ప్రచారం చేసుకోవడం కూడా ఆయనకు ఇష్టం ఉండదు



ఆయన సోదరి శేషు కుమారి ఓ సారి యూ ట్యూబ్‌లో ఎన్.వి.రావు

విజయగాధను..ఆమయనలోని మానవీయ కోణాలను ఆవిష్కరిస్తేనేకానీ ఆయన గొప్పతనం గురించి బయటి వారికి తెలీనే తెలీవు. ఇటువంటి విజయగాధలు పది మందికీ తెలిస్తే సమాజానికి మేలు జరుగుతుందని మేం భావించాం. ఎన్వీరావులా కష్టపడి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు తాము పుట్టిన ఊరికీ.. తమ చుట్టూరా ఉన్న సమాజానికీ ఎంతో కొంత సాయం చేస్తే ఈ వసుధైక కుటుంబం సంతోషాలతో విలసిల్లుతుందని మా ఉద్దేశం.

















# విశ్వ విఖ్యాత కీర్తిని సొంతం చేసుకుంటూ

అంతర్జాతీయ వినువీధుల్లో కీర్తి పతాక ఎగరేస్తూ


## దూసుకుపోతోన్న మెట్రోకెమ్

రక రకాల వ్యాధులను నయం చేసే ప్రాణాధార ఔషధాల తయారీలో మెట్రో కెమ్ కీలక పాత్ర పోషిస్తోంది. దేశంలోనే దిగ్గజ ఫార్మాకంపెనీలకే కాదు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు మెట్రో కెమ్ బల్క్ డ్రగ్స్ ఎగుమతి చేస్తూ ప్రపంచ మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తోంది. ఫార్మా రంగంలో ఎనలేని కీర్తిని సొంతం చేసుకుంది. చైనా , రష్యా, జపాన్ దేశాలతో పాటు బ్రెజిల్, మెక్సికో , బెలారస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్,అర్జెంటీనా , వియత్నాం, ఈజిప్ట్, టర్కీ, పెరూ,దక్షిణ కొరియా , గ్వాటెమాల, సిరియా, థాయ్ లాండ్, సూడాన్, ట్యునీషియా, ఇండోనేషియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉరుగ్వే, జోర్డాన్, ఉజ్బెకిస్థాన్, లెబనాన్, వెనిజులా, అల్జీరియా, మొరాకో, నేపాల్, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, బొలీవియా, సింగపూర్, తైవాన్, జార్జియాలకు మెట్రో కెమ్ తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. అంటే సగానికి పైగా ప్రపంచంలో మెట్రో కెమ్ తన జెండాను ఎగరేస్తోంది.



అంతర్జాతీయ రెగ్యులేటరీ సంస్థలైన ఐఎస్ఓ 9001-2015, యూ.ఎస్.ఎఫ్.డి.ఏ., ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) జి.ఎం.పి. కోఫే ప్రైస్, జపాన్ అక్రిడేటెడ్, కె.ఎఫ్.డి.ఏ. వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో మెట్రో కెమ్ రిజిస్టర్ అయి ఉంది. రక రకాల ఆవిష్కరణలతో అగ్రగామిగా ఉన్న మెట్రో కెమ్ ఏకంగా 44 ఉత్పత్తులకు పేటెంట్ రైట్ కలిగి ఉంది. పరిశోధనల్లో ప్రపంచాన్ని తలదన్నేలా ఉండేందుకు రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగాన్ని 40 కోట్ల రూపాయల వ్యయంతో









ఏర్పాటు చేసి 350 మంది సైంటిస్టులతో దాన్ని నిర్వహిస్తున్నారు. చాలా తక్కువ కాలంలో అత్యుత్తమ పనితీరు కనబర్చడంతో USDMF దరఖాస్తుల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది మెట్రో కెమ్. ఒక్క ఏడాది వ్యవధిలోనే ఏకంగా 30 DMFAI 12 CEP దరఖాస్తులను అమెరికా యూరప్ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగారు. 30 సంవత్సరాలుగా ఫార్మా రంగంలో కొనసాగుతున్న ఎన్.వి.రావు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మా కంపెనీగా మెట్రో కెమ్ ను తీర్చి దిద్దారు. ఇది భారత దేశానికే గర్వకారణం అంటున్నారు నిపుణులు.





# అవార్డులు.. రివార్డులకు కొదవే లేదు

# అద్వితీయ ప్రతిభతో దూసుకుపోతున్న మెట్రో కెమ్




మన పని మనం నిజాయితీగా చిత్తశుద్ధితో చేసుకుపోతూ ఉంటే అవార్డులనేవి వాటంతట అవే వచ్చి మనల్ని వరిస్తాయన్నది ఎన్వీ రావు పాలసీ. అందుకే ఆయన అవార్డుల కోసం ప్రయత్నాలు చేయరు. ఎదురు చూడరు. అవార్డులే ఆయన తలుపులు తట్టి వస్తాయి. 30ఏళ్ల ప్రస్థానంలో ఎన్ని అవార్డులు తీసుకున్నారో లెక్కే లేదు. ఆ అవార్డులన్నింటి గురించీ చెప్పాల్సి వస్తే ప్రత్యేకంగా ఓ పుస్తకమే అవుతుంది. మెట్రోకెమ్ అద్భుతమైన పనితీరును గుర్తించి 2006లో ఆలిండియా మ్యాన్యుఫ్యాక్చర్స్ అవార్డును అందించారు నాటి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్. ఉత్పత్తులను సకాలంలో సక్రమంగా సరఫరా చేయడం చాలా ముఖ్యం. అందులో మెట్రో కెమ్‌కు రుగులేదు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




అందుకే 2014లో లో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ నుండి  ఉత్తమ సప్లయిర్ అవార్డు అందుకున్నారు ఎన్వీరావు. డన్ అండ్ బ్రాడ్ స్ట్రీట్ మ్యాగజైన్  మెట్రో కెమ్ ఏపీఐ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ప్రముఖ మిడ్ కార్పొరేట్ గా గుర్తించింది. INFHRA నుండి లాజిస్టిక్స్ లో అద్భుత పనితీరు కు గుర్తింపుగా శ్రేష్ఠత 2020-2021 అవార్డు అందుకున్నారు. ఇండియా ఫార్మా బల్క్ డ్రగ్ కంపెనీ ఆఫ్ ద ఇయర్ 2020 అవార్డును ఈ మధ్యనే కేంద్ర రసాయినాలు మరియు ఎరువుల శాఖ మంత్రి సదానంద గౌడ నుండి అందుకున్నారు. ఎన్ని అవార్డులు అందుకున్నా .. ప్రపంచానికి పనికొచ్చే ఆవిష్కరణలు చేయడంలో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదంటారు ఎన్.వి.రావు.







# నిరుద్యోగ యువతను వెన్ను తట్టి ప్రోత్సహిస్తోన్న రావు

## వేలాది మందికి ఉపాధి కల్పించిన ఆపన్న హస్తం




తాను సంపన్న కుటుంబంలో పుట్టినా.. చుట్టూరా ఉన్న పేదల కష్టాలను బాల్యం నుంచే అర్థం చేసుకుంటూ వచ్చారు ఎన్.వి.రావు. పేదలకు రక రకాల సాయాలు ప్రోత్సాహకాలు అందిస్తూ వారి ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తమ ఫార్మా కంపెనీలో వీలైనంత ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఎన్నో జాబ్ మేళాలు నిర్వహించారు. అందులో సరియైన విద్యార్హతలు లేని వారిని కూడా ఆదుకుని వారికి వివిధ నైపుణ్యాల్లో శిక్షణ ఇప్పించి తన కంపెనీలో ఉద్యోగాలు ఇచ్చారు. పెద్దాపురం, పత్తిపాడు, అమలాపురం, రామచంద్రాపురం, రాజమండ్రి,కోయిల కుంట్ల,హైదరాబాద్, విశాఖ పట్టణం తదితర ప్రాంతాల్లో జాబ్ మేళాలు నిర్వహించి 1500మందికి పైగా నిరుద్యోగులకు మెట్రో కెమ్ లో ఉద్యాగాలు కల్పించారు. ప్రతిభావంతులైన యువతకు స్కాలర్ షిప్పులు అందిస్తూ వారిని వారి వారి కెరీర్స్ లో ఉన్నత శిఖరాలుఅధిరోహించేందుకు కృషి చేస్తున్నారు. ఇక మహిళా ఉద్యోగుల కోసం సంస్థలో ఆరు కోట్ల రూపాయల ఖర్చుతో భవనాన్ని నిర్మించారు. అలాగే విశాఖ పట్టణంలో ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తున్నారు. శిశుసంక్షేమం కోసం మెట్రో కెమ్ లో పనిచేసే మహిళల పిల్లలకోసం ఉచిత



శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వారి ఆలనా పాలనా చూసుకోడానికి ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించి మహిళకు ఎక్కడా లేని సదుపాయాలు కల్పిస్తున్నారు.



ఆయనకో కల ఉంది. తన కంపెనీలో ఒక విభాగాన్ని పూర్తిగా మహిళలే నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నది ఆయన ఆలోచన. అంటే ఆ విభాగంలో నూటికి నూరు శాతంమహిళలే ఉండాలన్నది ఆయన  తపన. తద్వారా మహిళలు తమ సత్తా చాటుకునే అవకాశంఇవ్వాలని ఆయన ఆలోచన చేస్తున్నారు. త్వరలోనే ఆ ఆలోచన కార్యరూపం దాలుస్తుందని అంటున్నారు. ఇదే కాదు పండుగలు పబ్బాలు వచ్చినపుడు మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందిస్తూ ప్రోత్సహిస్తూ ఉంటారు.





మానవ సేవయే మాధవ సేవగా భావించే మహామనిషి

# అనాధలను ఆదుకుంటోన్న

# సేవాతత్పరుడు




జీవితాంతం కష్టపడి వేల కోట్ల టర్నోవర్ సాధించి ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదిగిన ఎన్ .వి.రావుకు అందులో తృప్తి లేదు. సాటి మనిషికి సాయం అందించడంలో ఉన్న ఆనందం కోట్లు సంపాదించడంలో ఉండదంటారాయన. అందుకే తాను సంపాదించిన దాంట్లో సింహభాగాన్ని సేవాకార్యక్రమాలకు వినియోగిస్తూ ఉంటారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో ..లాక్ డౌన్ సమయంలో కూలీనాలీలు దుర్భర జీవితాలు గడుపుతోన్న తరుణంలో ఎన్.వి.రావు. కోట్లాది రూపాయలు వెచ్చించి కరోనా బాధితులకు మందులు, నిత్యావసర సరుకులు అందించడమే కాకుండా పేదలకు మాస్కులు,శానిటైజర్లు , ఆహార పదార్థాలను అందించారు. హైదరాబాద్, విశాఖ పట్నం, అమలాపురం తదితర ప్రాంతాల్లో సహాయ శిబిరాలు నిర్వహించారు.ఆసుపత్రులు, అనాథ శరణాలయాలకు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఏపీ తెలంగాణా ప్రభుత్వాల సహాయ నిధుల కోసం లక్షలాది రూపాయలు అందించి తన వంతు సాయాన్ని అందించారు.























Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది













Indian Institute of Management, Ahmedabad

N.V. Rao

participated in the

**Programme on Innovating for Growth**

held at Ahmedabad

from January 27 to 31, 2015













METROCHEM
API PRIVATE LIMITED
METROCHEM


















Stv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405